# సౌభాగ్యం

ధనరాజ్ జ్ఞానేశ్వర్

''తన వయసిపుడు ఇరవై తొమ్మిది సంవత్సరాలు. ఈ రోజుతో తను ఇరవై తొమ్మిదో సంవత్సరంలోకి అడుగు పెట్టబోతోంది. అన్నీ సవ్యంగా జరిగి తనూ ఓ ఇంటిదై వుంటే ఈపాటికి ఆరేడు సంవత్సరాల బాబునో, పాపనో పెంచాల్సిన తరుణం. కానీ ఏదీ జరగక పోవడంతో తను కన్యగానే మిగిలిపోయింది. లలాట లిఖితం అన్నది వుందో లేదో తెలీదుగానీ తనకీ జన్మలో పెళ్ళి అన్న కార్యం రాసివున్నట్టు లేదు. అక్కడికీ తన నాన్న అన్నివిధాలా సరైన సంబంధం కోసం వెదుగుతూనే ఉన్నాడు. అదేం విచిత్రమో! తనకంటే అనాకారులకీ ఎలాంటి చదువూ యోగ్యతా లేనివారికి సునాయాసంగా పెళ్ళిళ్ల జరుగుతుంటే చదువు, అంతో ఇంతో అందం, యోగ్యతా, ఉద్యోగం అన్న అదనపు అర్హత వున్న తనకు వరుడు దొరక్కపోవడం చిత్రంగా వుంది.

''మా పెద్దమ్మాయి ఈ ఏడాదయినా సంబంధం కుదిరితే బావుండునోయ్! అదింకెన్నాళ్ళు ఈ సంసార రథాన్ని ఈడుస్తుంది? మా కష్టాలూ, కన్నీళ్లూ భరించడానికి అది పుట్టిందేమో నన్పిస్తుంది. ఈ కాలంలో మగపిల్లలే ఎవరి స్వార్థం వారు చూసుకుంటుంటే మా అమ్మాయి మాత్రం తను నిస్వార్థంగా మా జీవితాల కంకితం అయిపోతుంది. దానికి కౌముది అన్నపేరు సార్థకనామధేయమయ్యింది. తన బ్రతుకుని చీకటిమయం చేసుకుని మా జీవితాలకు వెన్నెల పంచుతుంది'' అని అతని మిత్రుడితో తన తండ్రి అనడం చాలాసార్లు వింది కౌముది.

ఆ మాటలు విన్నప్పుడల్లా తనలో ఏదో తెలియని ఆనందం కలిగేది. అది మాటలకు, భావాలకు అందేదికాదు. తన కష్టాన్నీ, త్యాగాన్నీ అవతల వ్యక్తి అర్థం చేసుకున్నప్పుడు, తనని అభినందించినపుడు కలిగే గర్వవీచిక. ఆ సమయంలో తను తన కష్టాన్నీ, బాధనీ, అవమానాన్నీ అన్నీ మరిచిపోయి వారి ఉన్నతికోసం పునరంకితమయ్యేది.

ఓ స్కూటర్ హఠాత్తుగా ఆమెను గుద్దబోయి బ్రేక్ వేయడంతో ఆగిపోయింది.

ఆలోచనల్లో సాగిపోతున్న కౌముది ఒక్క గెంతులో అవతల పడింది. స్కూటరతను వేగాన్ని పెంచుతూ గట్టిగా ఏదో అరుస్తూ కౌముది వంక కోపంగా చూసి వెళ్ళిపోయాడు.

ఆ సంఘటనతో కౌముది గుండె వేగం పెరిగింది. కాళ్లు అప్రయత్నంగా వణకడం సాగించాయి. భయంతో నూ ఆందోళనవల్లనూ ముఖమంతా చెమట అలుముకుంది.

'మైగాడ్ ఎంత ప్రమాదం తప్పింది' భయంగా అనుకుని తన ఆలోచనలకి తననితాను నిందించుకుంది.

తరువాత తన ఆలోచనను కట్టిపెట్టి త్వరత్వరగా నడక సాగించింది.

అలా పదడుగుల దూరం నడవగానే – 'హలో...' అన్న మాట వినిపించి తలెత్తి చూసింది.

వారం క్రితం పరిచయమయిన తమ పక్కింటి యువకుడు.

అతనిదీవూరు కాదు. వేరే వూరు. తమ బంధువులు ఇక్కడ వుండడంవల్ల వారం రోజులనుండి ఇక్కడే వున్నాడు. హైద్రాబాద్‌లో ఏదో ప్రైవేటు కంపెనీలో మంచి హోదా కలిగిన ఉద్యోగంలోనే ఉన్నాడు.

**అతని డైరీ— అదీ పది సంవత్సరాల క్రిందటిది. తమ ఇంట్లో అటకమీద ఎందుకుంటుంది? పిల్లలెవరైనా వారింటికి వెళ్ళినపుడు పైనవున్న కవర్నిచూసి ఆకర్షింపబడి తీసుకొని వచ్చివుండొచ్చు. అటకమీద చేరివుండొచ్చు.**

అతనిని చూడగానే లిప్తకాలంపాటు అతని గురించిన ఆలోచనలలో పడిపోయింది కౌముది.

''ఏమిటంత పరధ్యానం?'' నవ్వుతూ అడిగాడతను

త్రుళ్ళిపడి అంతలోనే సర్దుకుని ''అబ్బే ఏం లేదు'' అంది కౌముది.

''మీ కభ్యంతరం లేకపోతే నాతోపాటు రాగలరా? ఒక్క అయిదు నిమిషాలు చాలు'' అభ్యర్థించాడతను.

అతని మాటల్లోవున్న సంస్కారమో, కాదని చెప్పలేని కౌముది మొహమాటమో అతన్ని అనుసరించేలా చేశాయి కౌముదిని.

''కౌముదిగారూ! వారం క్రితం పరిచయ భాగ్యాన్ని చొరవ తీసుకుంటున్నాడని మీరనుకోపోతే నేనో మాట అడగవచ్చా?'' తనని అనుసరించి వస్తున్న కౌముది ప్రక్కకు కాస్త దగ్గరగా జరిగి అన్నాడతను.

''అడగాల్సిన విషయమైతే నిరభ్యంతరంగా అడగొచ్చు'' చెప్పింది కౌముది.

''మీరింతకాలం పెళ్ళెందుకు చేసుకోలేదు?'' ప్రశ్నించాడతను.

అంతకుముందు తను ఆలోచిస్తున్న ప్రశ్న. అతని నోటిగుండా వినడం ఆశ్చర్యంగా తోచింది కౌముదికి – కో ఇన్సిడెంట్.

''ఏం సమాధానం చెప్పాలి?'' అయోమయంలో పడిపోయింది.

''సమాధానం చెప్పడంలేదు మీరు'' రెట్టించాడు అతను.

సంబంధాలు కుదరక అని చెప్పాలా? సమస్యలు తీరక అని చెప్పాలా? అన్న డైలమాలో పడిపోయింది కౌముది.

చివరకు అంది – ''సమస్యలు అన్నీ నాకు బాధ్యతలుగా పరిణమించాయి. కాబట్టి...''

''ఇప్పుడవి తీరాయా?'' అడిగాడతను తిరిగి.

సముద్రం మధ్యలో వున్నవాడికి తీరం గురించేం తెలుసు?

ఎప్పుడామె పరిస్థితి అదే!

''భలేవారండీ! మనిషికి సమస్యలు తీరేదెన్నడు? ఒక సమస్య తరువాత ఇంకో సమస్య పుట్టుకొస్తుంది. అదే కదా జీవితం అంటే?'' తను నవ్వుతూ సమాధానం ఇచ్చింది కౌముది.

''సమస్యలున్నాయని సుఖాలు వదులుకోమని ఎవరు చెప్పారు మీకు?'' సూటిగా అడిగాడతను.

''సుఖాలు పొందడానికి అందుబాటులో వుంటే పొందచ్చు. అలాంటి అవకాశం రావద్దూ! అయినా దానికీ అదృష్టం కావాలండీ! జీవితం అందరికీ వడ్డించిన విస్తరి కాదు'' భారంగా నిశ్వసించింది కౌముది.

''అలాంటి అవకాశం మీకు నేనిస్తే'' హఠాత్తుగా అన్నాడతను.

ఉలిక్కిపడి అతనివంక తేరిపార చూసింది కౌముది. అతను కాస్త కలవరపడినట్లుగా కనిపించింది.

''అయాం సారీ! మీ అభిప్రాయం తెలుసుకోకుండా అడిగాను'' తడబడుతూ అన్నాడు అతను.

ఫకాలున నవ్వింది కౌముది అతని మాటలకు.

''అనాల్సింది అనేసి అలా భయపడతారెందుకు? మీరు చెప్పింది అస్పష్టంగా వుంది. కాస్త క్లియర్‌గా చెప్పండి'' అంది నవ్విన తర్వాత.

''నా వయసు ముప్ఫయిరెండు. ఇంతకాలమూ అప్పుడూ ఇప్పుడూ అనుకుంటూ పెళ్ళి వాయిదా వేస్తూ వచ్చాను. ఇంత దూరం వచ్చాక నాకన్నా చిన్నవారిని తల్లిదండ్రులుగా చూస్తుంటే నాకిప్పుడిప్పుడే అర్థమవుతుంది. నా పెళ్ళి అనవసర జాప్యంతో ఆలస్యమవుతోందని. వీలయినంత త్వరలో ఓ ఇంటివాడిని కావాలని వుంది. అందుకు మీరంగీకరిస్తే...'' ఆగాడతను సందిగ్ధంగా.

"మీ పెళ్ళికి నేనంగీకరించడం దేనికి?" అర్థమయి నా అర్థం కానట్టుగా మొహం పెట్టి అంది కౌముది.

"భలేవారండీ మీరు. మీకర్థం కాకే అడిగారా?' చిన్నగా నవ్వాడతను.

"కానీ కట్నకానుకలూ..." అర్థోక్తిగా ఆగిపోయింది కౌముది.

"మీరే నా కట్నం. నా కట్నానికెవరూ కాచుక్కూర్చుని లేరు. మా ఇంట్లో నేఒక్కణ్ణే. మా బంధువులు మీ గురించి చెబితే మిమ్మల్ని చూద్దామనే వచ్చాను నేను. ప్రత్యేకించి మీతో పరిచయం పెంచుకోవడం కూడా ఇందుకే" అన్నాడతను.

"ఇంట్లో మా వాళ్ళతో సంప్రదించి..."

"నిరభ్యంతరంగా... నేను మాత్రం కాదంటానా? రేపు జస్ట్ ఫార్మాలిటీ కోసం మా వాళ్ళతో కలిసి మిమ్మల్ని చూడ్డానికొస్తాను. అప్పుడే ఏ విషయం మాట్లాడుకుందా. ఈలోగా మీరు మీ వారితో మాట్లాడి ఉంచండి విషయం" అన్నాడతను.

ఇద్దరూ కలిసి హోటల్లో కాఫీ తాగడానికి వెళ్ళిపోయారు.

* * *

ఆ రోజు రాత్రి భోజనాల సమయంలో అతని విషయం బయట పెట్టింది కౌముది.

తల వంచుకుని కుటుంబ సభ్యులంతా ఆమె చెప్పింది విన్నారు.

అందరి వదనాల్లోనూ ఆనదం తాండవించాల్సింది పోయి అమావాస్య చీకట్లు అలుముకున్నట్లుగా నల్లబడిపోయాయి.

వెర్రి కౌముది... అదంతా వారికి తనపట్లవున్న అభిమానంగా తలపోసింది.

"ఆ అబ్బాయెవరో చేతులెత్తి నమస్కరించాలని వుందమ్మా! నీకీ జన్మలో పెళ్ళి అవుతుందన్న ఆశ అడుగంటిపోయిన సమయంలో ఆపద్బాంధవునిలా మనల్నీ, మన కుటుంబాన్నీ ఈ విధంగా ఆదుకుంటున్నాడు" అన్నాడామె తండ్రి.

అభిమానంగా నవ్వింది కౌముది.

తండ్రి తన పెళ్ళివార్త మోసుకునివస్తే కన్నెకలలు పండబోతున్నాయన్న సిగ్గుతో గడపచాటున నిలబడి బొటనవేలితో భూమిని రాస్తూ సిగ్గులమొగ్గ అవ్వాల్సిన ఆమె తన వారితో తన పెళ్ళి గురించి మాట్లాడాల్సి రావడం అదో రకమైన అవమానంగా తోచినా తనకంటూ ఓ సంసారం, తనకంటూ ఓ మనిషి తోడు కావాల్సి రావడంతో ఆ అవమానాన్ని ఎదుర్కోక తప్పలేదామెకు.

"అతనికి నువ్వేమని సమాధానం ఇచ్చావు కౌముదీ?" అడిగాడామె తండ్రి.


"మీతో ఓసారి సంప్రదించి ఏ విషయం చెబుతానన్నాను నాన్నా!" అందామె.

"చాలా సంతోషమమ్మా! నీవో ఇంటి దానవవుతానంటే నాకంతకన్నా కావలసిందేముంది తల్లీ? నీ ఇష్టప్రకారమే కానీయమ్మా!" గాద్గదికంగా అన్నాడామె తండ్రి.

అందరూ భోజనాలు ముగించి భారమైన హృదయాలతో లేచి వెళ్ళిపోయారు.

* * *

ఆ మరునాడు కౌముదికి పెళ్ళిచూపులు తతంగం జరిగింది.



అంతకుముందు వారు ఏకాంతంగా కలుసుకోవడం, మాట్లాడుకోవడం జరిగిపోయింది కాబట్టి ఈ పెళ్లిచూపులు నామమాత్రంగా జరిగాయి.

వచ్చే మాఘ మాసంలో ముహూర్తాలు పెట్టుకుందామని అంతా నిర్ణయించుకుని వెళ్ళిపోయారు.

ఈ సంఘటనలు జరిగిన ఆరు నెలల తర్వాత కౌముదిపేర ఓ ఉత్తరం ఆఫీసు అడ్రస్‌కి వచ్చింది.

అపరిచితమైన దస్తూరి గమనించి — విచిత్రంగా ఓసారి తలపంకించి ఉత్తరాన్ని చించి చదవసాగింది కౌముది.

''కుమారి కౌముదిగారికి!

శుభాకాంక్షలు! చాలా ఆలస్యంగా ఉత్తరం వ్రాస్తున్నందుకు మన్నించండి. ఈ ఉత్తరాన్ని అనివార్య పరిస్థితిల్లో వ్రాయవలసి వచ్చినందుకు బాధగా వుంది. అయినా వ్రాయక తప్పని పరిస్థితుల్లో వ్రాయాల్సి వస్తోంది. ఇంతకుముందు మనం కలిసినపుడు మాఘ మాసంలో వివాహం జరుపుకుందామని నిర్ణయించుకున్న సంగతి మీకు జ్ఞాపకం వుండే వుంటుంది. అయితే — నేను మీకిచ్చిన మాటని తప్పుతున్నందుకు నన్ను మన్నించండి. మీతో వివాహానికి నేను ప్రస్తుతం సుముఖంగా లేను. భవిష్యత్తులో వుంటానన్న నమ్మకం నాకెంత మాత్రమూ లేదు. కాబట్టి దయచేసి నన్ను, ఈ సంబంధం విషయాన్ని పూర్తిగా మరిచి పోవలసిందిగా ప్రార్థిస్తున్నాను. నావల్ల జరిగిన తప్పిదానికి మనస్ఫూర్తిగా క్షమించవలసిందిగా కోరుతున్నాను. దయచేసి కారణాలు మాత్రం అడక్కండి!

మీకేమీ కాలేని

సారథి''

ఉత్తరం చదువుకుని కన్నీళ్ళ పర్యంతం అయ్యింది కౌముది.

తన అదృష్టం ఎందుకలా తనకెదురు తిరుగుతోంది తన దురదృష్టం ఎందుకిలా వెన్నాడుతోంది?

వసంతం వస్తున్నానని చెప్పిచెప్పి వూరించి వూరించి అసలు రాకుండా వుంటే ప్రకృతి ఎంతగా మూగపోతుంది?

అందుతుందనుకున్న స్వర్గం ఆఖరిక్షణంలో చేజారిపోతే ఇక ఆ మనోవ్యథకు అంతెక్కడుంటుంది?

అబల అన్న ముద్రవేసి అర్థరహితంగా ఆశలని రేకెత్తించి నీచావు నీవు చావు అని నిర్దయగా వదిలివెళ్ళిపోయిన వ్యక్తిలో మానవత్వం ఎక్కడుంది?

అవమానభారం నుండి తేరుకున్నాక కౌముదికి ఒక్కటే ఆలోచన తట్టింది.

తనని తిరస్కరించడంలో అతని ఆంతర్యం ఏమిటి

తనేమయినా అనాకారా? కాదే!

పోనీ చదువులేనిదా? కాదే!

అదీగాకపోతే సంపాదనలేని ఆడదా? అదీ కాదే?

మరెందుకు తనని తిరస్కరించాడు?

ఆడదంటే ఆటబొమ్మని, తన ఇష్టం వచ్చినట్టు ఇష్టం వచ్చినంత కాలం ఆడిందిఆట బోర్ కొట్టాక బొమ్మని విసిరేసి వెళ్ళిపోదామను కోడానికి తనేమీ ఆటబొమ్మ కాదుగా...

హృదయమున్న మనిషి.

తనకూ ఆలోచనలున్నాయి. వేదనలకు, కష్టాలకూ, కన్నీళ్ళకూ తనకూ అర్థం తెలుసు.

తనలో అనవసరమైన ఆశలు చిగురింపజేసి మొగ్గలోనే తుంచగలిగే అధికారం అతనికెవరిచ్చారు?

తనేమీ అతన్ని పెళ్ళాడతానని దేబిరించలేదే?

అసలు అతనితో తనా ప్రస్తావన తీసుకురాలేదు. తనే స్వయంగా పెళ్లి చేసుకుంటానన్నాడు.

అడిగిన వెంటనే అంగీకరించినందుకు ఈ అవమానం ఎదురైందా?

అతనే మరేమయినా ఎక్కువ కట్నం ఇస్తానంటే లొంగిపోయాడా?

డబ్బు తనకవసరం లేదని ముందుగానే తనతో చెప్పాడుగా?

మరెందుకీ అభ్యంతరం?

తెలుసుకోవాలి. అతనికి వుత్తరం వ్రాసయినా సరే. అతనినుండి నిజం రాబట్టాలి.

ఆడదానికీ ఓ మనసుంటుంది. ఆ మనసుతో ఆటలాడుకునే హక్కు ఏ మగాడికీ లేదని తెలియజెప్పాలి

తీవ్ర మానసిక సంక్షోభంతో కొట్టుకుపోతున్న ఆమెకి ఆవేశం చెలియలికట్టని దాటిన నదీ ప్రవాహంలా ఉరుకులు పరుగులు పెడుతోంది.

ఆ క్షణంలో ఆమెలో ప్రవహిస్తున్నది రక్తంకాదు. అంతులేని ఆవేదన. ఆ ఆవేశంలోనే ఆ ఆవేదనతోనే



నేరం

''జైల్ కెందుకొచ్చావ్?''

''మొక్కలు పెంచానని''

''మొక్కలు పెంచితే నేరమా?

ఇంతకీ ఏం మొక్కలు?''

''గంజాయి మొక్కలు''

—పత్తిపాక మోహన్ (సిరిసిల్లా)

గబగబా కాగితం తీసి ఉత్తరం రాయసాగింది.

శ్రీ సారథిగారికి!

నమస్తే! మీ ఉత్తరం చేరింది!

ఓ ఆడపిల్ల జీవితంతో పరిహాసాలాడే నైతికహక్కు ఏ మగాడికీ లేదనుకుంటా! మిమ్మల్ని నేను స్వయంగా పెళ్ళాడతాననలేదు. స్వయంగా మీరేవచ్చి నాతో — మన పెళ్ళి విషయం చర్చించారు. మనిద్దరి మధ్య ఏర్పడిన సయోధ్య కారణంగా చాలా త్వరగా మన పెళ్ళి నిశ్చయమై పోయింది. నిశ్చయమైన ఇంత కాలానికి మీరు మన పెళ్ళి జరగడానికి వీల్లేదు అని రాయడం ఏం సబబు! ఎంతవరకు సమంజసం? పోనీ మీ ఉత్తరంలో ఈ పెళ్ళి జరక్కపోవడానికి కారణం ఇదని స్పష్టం చేశారా? అదీ లేదు. అనవసరంగా ఓ ఆడపిల్లమీద బురద చల్లడంద్వారా మీరు పొందే లాభం ఏమిటో నాకర్థం కావడంలేదు. నేనే కాదు! నా స్థానంలో మరే ఆడపిల్లవున్నా ఇలాగే ప్రతిస్పందిస్తుందని నా నమ్మకం. ఇక మన పెళ్ళి జరక్కపోయినా నాకు బాధలేదు. ఈ అవాంతరాన్ని ఎదుర్కొని మన పెళ్ళి జరిగినా మన వైవాహిక జీవితం సంతృప్తికరంగా సాగదని నా నమ్మకం. కాని నాలోని లోపమేమిటో నాకు తెలియాలి. ఏ కారణం చేత మీరు నన్ను కాదనగలిగారో నాకు తెలిస్తే ఇంకొకరి విషయంలో జాగ్రత్త పడడానికి నా కవకాశం కలిగించిన వారవుతారు. మనమేమీ ప్రేమికులము కాదు



కలకంఠి


ఆ మధ్య దూరదర్శనలో 'దాన వీరశూర కర్ణ' చిత్రం ప్రసారం చేశారు.

ఇందులో తను పాల్గొన్న సీన్‌లను కత్తిరించినందుకు విచారం వ్యక్తం చేసింది దీప.

తను కాంగ్రెస్—ఐకి చెందినందువల్ల ఇలా చేశారంటోందామె.

'కలకంఠినో స్వామి' అనే మంచి పాటనుకూడా కట్ చేశారని, ఇలా వ్యక్తిగత దృష్టితో చూడ్డం బాగుండదని, తాను కాంగ్రెస్ పార్టీ తరఫున చేసిన ప్రచారంలో ఏ ఒక్కరిని వ్యక్తిగతంగా విమర్శించలేదని అంది దీప.

—బి. ఈశ్వరి





## కష్టం

ఇద్దరు సన్యాసులు ఇలా మాట్లాడు కుంటున్నారు.

"ఒరేయ్ . ఈ కష్టాలు భరించడం నావల్ల కాదురా. ఎ నుయ్యో. గొయ్యో చూసుకుంటా"

"అయితే నేను మా ఆవిడ దగ్గరకెళ్తా" చెప్పాడు రెండో సన్యాసి.

—జిందం రాంమోహన్ (వరంగల్

మీరంగీకరించక పోతే నేను ఆత్మహత్యకు ప్రయత్నించడానికి, నేనంగీకరించకపోతే మీరే దేవదాసో కావడానికి — ఓ ప్రయాణంలో పరిచయమైన ప్రయాణికుడిలా జరిగిందంతా మరిచిపోడానికి ప్రయత్నిద్దాం. మీనుండి సమాధానం వస్తుందని ఎదురు చూస్తుంటాను.

— కౌముది.

ఉత్తరం పోస్ట్ చేశాకగానీ ఆమె ఆవేశం చల్లారలేదు.

వారం తరువాత అతని వద్దనుండి సమాధానం అందింది.

అంత త్వరగా అతను సమాధానం వ్రాయగలడని అనుకోలేదు కౌముది.

ఆశ్చర్యపడుతూనే ఉత్తరం తీయబోయింది.

కానీ అందులో ఉత్తరం లేదు.

ఓ ఇన్‌లాండ్ లెటరుంది. దానిపైన అడ్రస్ చూసింది కౌముది.

సారథి అడ్రస్ రాసివుంది.

ఆశ్చర్యంతో ఆమె భ్రుకుటి ముడిపడింది.

అతనికి వచ్చిన ఉత్తరాన్ని తనకెందుకు పంపించాడు

అంటే ఆ ఉత్తరం తనకు రీడైరెక్ట్ చేయబడిందన్న మాట.

కవర్‌లో ఇంకేమయినా కాగితాలున్నాయేమోనని చూసింది. లేవు.

తన ప్రశ్నకు అతని సమాధానం ఆ ఉత్తరంగా అర్థం చేసుకుంది కౌముది.

ఆశ్చర్యాందోళనల మధ్య ఆ ఉత్తరాన్ని విప్పదీసింది.

అందులో రాసిన విషయాల్ని చదవసాగింది.

శ్రీ సారథిగారికి!

మీ శ్రేయోభిలాషిగా ఈ ఉత్తరాన్ని వ్రాస్తున్నాను.

ఈ మధ్య మీరు మీ బంధువుల ఇంటికి వెళ్ళినప్పుడు అక్కడ కౌముది అనే అమ్మాయిని వివాహమాడ దలచినట్లు తెలియవచ్చింది

కౌముది ప్రవర్తన తెలియక మీరు అలా మాట ఇచ్చారను కుంటున్నాను. ఆమె గతంలో తన ఆఫీసులోనే ఒకర్ని ప్రేమించి, పెళ్ళి చేసుకోవాలనుకుంది. కానీ అతను అంతకుముందే పెళ్ళయిన వాడు కావడంతో ఆమె ప్రయత్నం ఫలించలేదు. కేవలం ప్రేమించడం వరకే అయితే క్షమించాల్సిన విషయమే. కానీ అతనితో విచ్చలవిడిగా తిరగడంతో తనకు తెలియకుండానే ప్రెగ్నెంట్ అయింది. చివరికతను పెళ్ళయినవాడని తెలియడం, ఈవిడ ప్రెగ్నెంట్ అన్న విషయం తెలియగానే తన భార్యాబిడ్డలతో ట్రాన్స్‌ఫర్ చేయించుకుని వెళ్ళిపోయాడు. గత్యంతరం లేని పరిస్థితుల్లో అబార్షన్ చేయించుకుందామె. మరీ ప్రేమించిన వ్యక్తి పూర్వాపరాలు తెలుసుకోలేనంత కామప్రవృత్తి కలిగిన అమ్మాయి. మీరు పెళ్ళి చేసుకుంటున్నారన్న విషయం తెలిసి మీ అమాయకత్వానికి నవ్వాలో, జాలిపడాలో తెలియడంలేదు. ఈ సంబంధం మీరు కాదనుకోవడం ఉత్తమం. తరువాత నిర్ణయం మీ ఇష్టం.

— శ్రేయోభిలాషి.

అని వుంది.

చదువుతున్న కౌముదికి భూమి గిర్రున తిరుగుతున్నట్టుగా తోచింది.

మెదడంతా స్తబ్దుగా, ఆలోచించడానికి అసలు విషయమే లేనట్లుగా బ్లాంక్‌గా తయారైంది.

ఎవరీ ఉత్తరాన్ని సృష్టించిన రాక్షసుడు?

తనెవరికీ ఏ అన్యాయం చేసిందని తనకింత అన్యాయం చేయాలని ప్రయత్నించాడు.

తనకు బుద్ధి తెలిసిననాటి నుండి ఎవరికీ ఎలాంటి అపకారం చేసి ఎరగదు. అలాంటి తనమీద ఇంతటి నింద వేయడానికి వాడికెలా మనసొప్పింది.

కౌముది అంతరంగం పరిపరివిధాలా యోచించసాగింది.

అన్నిటికీ ఒకే సమాధానం — అంతులేని శూన్యం.

తను ఇంత పవిత్రంగా ఉన్నా, ఇరవై తొమ్మిది సంవత్సరాలు వయసువచ్చినా పరపురుషుని నీడ కూడా తనెరగదు. అలాంటి తనమీద ఇంతటి అభాండమా?

మానాభిమానాలు కలిగిన ఆడపిల్లకు ఇంతకన్నా అవమానం ఇంకేం వుంటుంది?

అయినా — ఉత్తరం అందగానే అది చదవగానే అతనెలా ఈ విషయాన్ని నమ్మగలిగాడు.

నమ్మినా — అందులోని నిజానిజాలు ఏమిటో తెలుసుకోవలసిన అవసరం అతనికి లేదా?

ఉన్న ఆ కొద్ది రోజులలో తనెలాంటిదో అతనికి తెలిసిరాలేదా?

ఎలా తెలిసి వస్తుంది?

ఎలా తెలిసి వస్తుంది?

పధ్నాలుగేళ్ళు సంసారం చేసిన రాముడే ఓ తుచ్ఛుడి మాటలు విని భార్యనుకాదన్న కర్మభూమిలో అతనూ ఓ మగాడేగా!?

అందులో నిజానిజాలు తెలుసుకోవలసిన అవసరం అతనికేముంది?

ఒకవేళ తెలుసుకోవడానికి ప్రయత్నించినా — తను దానిని అవమానంగా భావిస్తుందని అనుకున్నాడేమో.

అదీ నిజమే.

పెళ్ళి కాకముందే తన క్యారెక్టర్ గురించి ఎంక్వయిరీ చేసినతన్ని తనెలా మనస్ఫూర్తిగా అంగీకరించగలదు?

అతని విషయం ఇప్పుడు అప్రస్తుతం.

ఇంతకీ ఈ 'శ్రేయోభిలాషి' ఎవరో?


ఎదుటపడితే అతనిని నిలువునా కాల్చేయాలన్న కసితో వుంది కౌముది.

నిరాశగా వుత్తరాన్ని బ్యాగ్‌లో వేసుకుంది.

వేదన — సంవేదనల మధ్య ఎంతో కాలం ఆ విషయం మరిచిపోలేదామె.

దాదాపుగా పెళ్ళి చేసుకోవాలన్న తృష్ణ చచ్చిపోయిందామెలో.

మధ్యలో తండ్రి రెండుసార్లు సారథి గురించి






## వారేవా

మొన్నటిదాకా విదేశీ వేషధారణలో వుంటూ వచ్చిన సిమీగరేవాల్ అకస్మాత్తుగా సల్వార్ కమీజుల్లోకి దిగిపోయింది.

తన డ్రెసెస్‌ని తనే డిజైన్ చేసుకుంటోందిట. చెప్పులకంటే షూస్ అంటే ఎక్కువిష్టమట.

ఆర్నికా హెయిర్ ఆయిల్ వాడుతూ ఇంపోర్టెడ్ షాంపుతో తలస్నానం చేస్తే గొప్ప రిలీఫ్‌గా వుంటుందంటుంది.

కావచ్చు. కానీ అందరికీ అంత ఖరీదయినవి అందుబాట్లో వుండొద్దూ?

—ఆరెల్లెల్

అడిగాడు.

సమాధానం చెప్పలేదు కౌముది.

ఈ నేపథ్యంలో మాఘమాసం దాటిపోయింది.

రోజులు యాంత్రికంగా గడిచిపోతున్నాయి.

తనమీద అలాంటి ముద్రవేసిన వ్యక్తికోసం అన్వేషిస్తూనే వుంది కౌముది.

ముందుగా తన అన్వేషణ ఆఫీసు వృత్తంమీద కేంద్రీకరించింది.

తన పరిస్థితిని చూసి తనను లోబరచుకోవాలనుకునే పురుష పుంగవులు ఎవరైనా తనకు పెళ్ళి కాబోతుందని తెలిసి తను లొంగలేదన్న కక్షతో ఈ పని చేశారేమోనని భావించింది.

వారు రాసిన అఫీషియల్ లెటర్స్, ఆఫీసు రిజిస్టర్లలో వారి చేతివ్రాతలు అన్నీ గమనించసాగింది.

వారి చేతివ్రాతలేవీ లెటర్‌లోని వ్రాతతో సరిపోలేదు.

కాకపోతే తమ పేరు బయట పడకుండా వేరే ఆఫీసుకు సంబంధంలేని తమ మిత్రులచేత వ్రాయించారేమో ననుకుంది.

ఆ అవకాశం లేకపోలేదు.

బాగా గమనించాక ఆ విషయంలో కూడా నిజం లేదని గ్రహించి నిరాశ చెందింది.

కొన్నాళ్ళు గడిచాక ఆ విషయంమీద క్యూరియాసిటీ చచ్చిపోయి మిన్నకుండిపోయింది.

ఓ ఆదివారం ఇంట్లో సామాను సర్దే కార్యక్రమాన్ని ముందేసుకుంది కౌముది.

తమ్ముడినీ, చెల్లెళ్ళిద్దరినీ తోడుగా వుంచుకుని ప్రతి గదిలోని వస్తువులను శుభ్రంచేసి గదిగోడలను దులిపి శుభ్రం చేయసాగిందామె.

ఆ కార్యక్రమంలో భాగంగా అటకమీద దుమ్మూ ధూళితో నిండిపోయిన సామానును క్రిందకు దించి వాటిని దులిపి తిరిగి యధాస్థానంలో వుంచసాగింది.

అటకమీది సామాన్ల పెట్టెలోని వస్తువులను దింపుతుండగా ఓ డైరీ ఆమె దృష్టిని ఆకర్షించింది.

దానిని చేతిలోకి తీసుకుని సంవత్సరాన్ని చూసింది.

పదేళ్ళ క్రితందది.

తమ ఇంట్లో డైరీ రాసే అలవాటెవరికీ లేదు. మరి ఈ డైరీ ఎవరిది?

తెరిచి చూసింది.

లోపల పేరు కనపడింది. 'జగన్నాథరావు' అని.

జగన్నాథరావు అంటే తన తండ్రి మిత్రుడతను అతని డైరీ అదీ పది సంవత్సరాల క్రిందటిది. తమ ఇంట్లో అటకమీద ఎందుకుంటుంది?

పిల్లలెవరైనా వారింటికి వెళ్ళినప్పుడు పైన వున్న కవర్ని చూసి ఆకర్షింపబడి తీసుకునివచ్చి వుండొచ్చు. కాలక్రమేణా పాత వస్తువుల లిస్టులో చేరి అటకమీద చేరివుండొచ్చు.

అంతేననుకుంది కౌముది.

యధాలాపంగా దానిని క్రింద వేయబోతూ బొటనవేలితో ఓసారి కాగితాలని తిప్పింది.

వ్రాత చాలా చిరపరిచితమైన దానిలా తోచింది.

కొద్దినాళ్ళ క్రితమే ఎక్కడో బాగా చూసినట్టూ, తరచితరచి చదివినట్టూ లీలగా జ్ఞాపకం వచ్చింది.

ఒక్క క్షణం భృకుటి ముడేసి యోచించింది. మరుక్షణం అర్ధమై మనిషి నిటారుగా అయ్యింది.

తనిన్నాళ్ళూ ఎవరి చేతివ్రాత కోసం వెదుకుతుందో తనని పతితగా చిత్రించిన ఆ వ్రాత ఎవరిదో తన తలరాతని మార్చగలిగిన ఆ వ్రాత ఎక్కడిదో - తటాలున జ్ఞాపకం వచ్చింది.

అది... అది తనకు సారథి రీడైరెక్ట్ చేసిన వుత్తరంలోని వ్రాత.

స్ఫురించిన వెంటనే ఆమెలో బడబాగ్ని బ్రద్దలయినట్టుగా తోచింది.

తను కన్పించిన వెంటనే — అభినందన పూర్వకంగా చూసి నిండుగా నవ్వే అతను ఇంత ఘనకార్యం ఎందుకు చేశాడో— తననుండి ఏమాశించి చేశాడో అర్ధం కాలేదు.

తను చేస్తున్న పనిని ఆపి గబగబా తయారై అతని ఇంటికి బయలుదేరింది.

అతను బయట వసారాలో కూర్చుని ఆ రోజు పేపర్ చదువుతున్నాడు.

హ్యాండ్‌బ్యాగ్ లోంచి లెటర్‌తీసి అతనిమీద విసిరి "ఈ చేతివ్రాత మీదేకదా అంకుల్" అంది కోపంగా.

అతను ఉలిక్కిపడి వుత్తరాన్ని అందుకుని చూసి ఖిన్నుడైనాడు. "ఈ వుత్తరం...'

"నా చేతికెలా వచ్చిందంటారా? అది తరువాత సంగతి. ముందీ సంగతి చెప్పండి. ఆ చేతివ్రాత మీదౌనా కాదా?"

అవమానంతోనూ, సిగ్గుతోనూ అతను కుంచించుకు పోతున్నాడు. వయసులోనూ, అనుభవంలోనూ ఎంత పెద్ద అయినా అతను ఆమె ముందు దోషిలా నిలుచున్నాడు.

"నాదేనమ్మా!" అన్నాడు ఎంతో బాధగా.

"నాకు తెలిసి మీకే ద్రోహమూ చేయలేదంకుల్! కానీ మీరు మాత్రం ఇంకెన్నడూ క్షమించరాని నేరం చేశారు. ఎందుకు వ్రాశారో చెప్తారా ఆ వుత్తరం?" కళ్ళల్లో నీరు తిరుగుతుండగా అంది. అతను తప్పు ఒప్పుకోకపోయి వుంటే ఆమె ఆవేశం రెట్టింపై వుండేది.

"అది అంత అవసరమా కౌముదీ?" అడిగాడు తలెత్తి తరువాత చప్పున తల దించుకున్నాడు చూడలేక.

"ఎంత బాగా అడుగుతున్నారంకుల్! అవసరం లేదంటారా?" అంది బాధగా.

"వింటే నువ్వు తట్టుకోలేవమ్మా"

"అయితే తప్పనిసరిగా వినాల్సిందే చెప్పండి..." ఖచ్చితంగా అంది.

"ఉద్యోగం చేసే నీవు పెళ్ళి చేసుకుని బయటపడితే మీ కుటుంబం వీధిన పడుతుందని..."

"ఈ గొప్ప సాయం చేశారా?" వ్యంగ్యంగా ఎత్తిపొడిచింది.

"చేసింది నేనయినా — చేయించింది మీ నాన్నమ్మా!"

అగ్నిపర్వతం మరోసారి బద్దలయ్యింది...

*



### టైప్

పిఏ అడిగాడు మంత్రిగారిని.

"మనం అప్పాయింట్ చేసుకోబోయే టైపిస్టు తెలుగు టైపై వుండాలా? ఇంగ్లీషు టైపయి వుండాలా?"

"ఫేమ్లీ టైపైతే మంచిగుంటుందయ్యా"

ఎ.ఎస్. రాజేశ్వరి (ఏలూరు)



## బీడీ ష్రాఫ్

సినిమా హీరో అయి లక్షలు గడిస్తున్నా ఇంకా బీడీలు తాగుతూ వుంటాడు జాకీ ష్రాఫ్.

అతనికి చిన్నతనంగా లేకపోయినా జాకీ భార్య ఆయేషా మాత్రం చాలా ఫీల్ అయిపోయి బీడీలు మానేయమని చెప్పిందట.

భార్య మాట శిరసావహిస్తూ అలాగే బీడీలు వదిలేసి ఇప్పుడు డన్‌హిల్ సిగరెట్లు కాలుస్తూ గుప్పుగుప్పున పొగ వదుల్తున్నాట్ట జాకీ!

—వి.పద్మజ

నోరు పెద్దదే... నిజమే - నువ్వన్నట్టు నీపోలికే...

